వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 43 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



# జయహో కాంగ్రెస్


## బీసీ లకు న్యాయం చేసిన రేవంత్ సర్కార్

### రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షనీయం

### తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

కాంగ్రెస్ పార్టీ తోనే బీసీ లకు న్యాయం జరుగుతుందనడానికి నిదర్శనం బీసీలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తివేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయమే కారణం అని రాష్ట్రం లో బీసీ సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందని తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అన్నారు. అయన సోమవారం హైదరాబాద్ ఏల్ బి నగర్ లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని అయన అభిప్రాయ పడ్డారు., బలహీన వర్గాల రిజర్వేషన్ల కోసం శ్రమిస్తూ కృషి చేస్తున్న ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ర, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, విద్య, ఉద్యోగాలలో బీసీలకు 42% వర్తించేలా సామాజిక ఆర్థిక న్యాయం జరిగేలా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి గెజిట్ ఇవ్వాలని, బలహీన వర్గాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం ఆదివారం అసెంబ్లీలో కేబినెట్ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకొని బలహీన వర్గాల ప్రజా ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీలో ఉన్న బలహీన వర్గాల నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఓబీసీలు ఉన్న ప్రతి రాజకీయ పార్టీ బీజేపీ విధానాలకు బలహీన వర్గాల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసన తెలుపుతూ కేంద్రంలో బీజేపీని గద్దెదించేవరకు బీసీలు అందరూ ఏకమై పోరాడాలని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో స్వతంత్ర అధికారాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత విచక్షణ అధికారాలు కలిగిన అత్యున్నతమైన పదవి దేశంలోనే ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి అలాంటి గౌరవప్రదమైన పదవిని కూడా రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు బిజెపి వాడుకుంటుందని అయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ విధానాలు మార్చుకొని రాజకీయ దురుద్దేశంతో కాకుండా బీసీ ప్రజల ప్రయోజనాల కోసం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆర్థిక అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరిగేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేలా చట్టాలను రూపొందించి ఓబీసీలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక మొత్తంలో బీసీల ను ఎన్నుకోవాలని అయన బీసీ సామాజిక వర్గాలకు పిలుపునిచ్చారు. నిన్న శాసనసభలో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మున్సిపల్ చట్ట సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా అయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జ్ కృతజ్ఞతలు తెలియజేసారు.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-మిగతా

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 43 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## భారత్, రష్యాలది బలమైన స్నేహం

- పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం
- షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, -
ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా

-మిగతా 3 లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కసరత్తు

### 8న ఎన్‌డిఎ ఏంపిలకు ప్రధాని విందు

న్యూఢిల్లీ, - ప్రజా స్వేచ్ఛ
ఉపరాష్ట్రపతి ఎన్నికకు మరికొద్ది రోజులు మాత్రమే ఉండటంతో తమ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే తుది వ్యూహానికి కసరత్తు చేస్తోంది. కూటమికి చెందిన 425 మంది ఎంపీలు హాజరై 100 శాతం ఓటింగ్ జరిగేలా చూసేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతి రాష్ట్రం నుంచి ఎన్డీయే ఎంపీలు తమ ఓటు- హక్కు వినియోగించుకునేందుకు ఢిల్లీకి తీసుకు వచ్చే బాధ్యతను పలువురు మంత్రులు,

-మిగతా 3 లో



## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

- పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు
- మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు

పాట్నా -
ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం

-మిగతా 3 లో



కేసీఆర్ వెనక గోతులు తవ్వేది

## ఆ ఇద్దరే

హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు

- కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు
- కేసీఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు
- ఇద్దరి వెనక సీఎం రేవంత్ హస్తం ఉంది
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,- ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు.

-మిగతా 3 లో



## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

- ఎగువన వర్షాలతో భారీగా వరదలు
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు

-మిగతా 3 లో

## కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది



- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఆమె వ్యాఖ్యలతో కాంగ్రెస్‌కు ఏం సంబంధం
- పీసీసీ చీఫ్ మహేష్ కూమార్ గౌడ్ వ్యాఖ్య

హైదరాబాద్, - ప్రజా స్వేచ్ఛ
కవిత చేసిన ఈ వ్యాఖ్యల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆరా? లేదా హరీశ్ రావా? అనేది తమకు అనవసరమన్నారు. వారి ప్రభుత్వ హయాంలోనే ఈ స్కాం జరిగిందనేది స్పష్టమైందని తెలిపారు. కవిత సైతం ఇప్పుడు అదే చెప్పారంటూ పీసీసీ చీఫ్ కుండ బద్దలు కొట్టారు.

-మిగతా 3 లో

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



- 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు
- సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

న్యూఢిల్లీ,-
స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే

-మిగతా 3 లో

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

### మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు


- మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ
- కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, - ప్రజా స్వేచ్ఛ
మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.



మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల

-మిగతా 3 లో



## అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

- విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత
- మరో 1500 మంది వరకు క్షతగాత్రులు

కాబూల్, - ప్రజా స్వేచ్ఛ
అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు- ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్ఘానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో

-మిగతా 3 లో

## బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు

### పోస్టర్ విడుదల చేసిన మంత్రులు

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
బతుకమ్మ పండుగను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్‌గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈనెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ,



సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 29న ఎల్బీస్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం అన్నారు పీపుల్స్

-మిగతా 3 లో

# భారత్‌పై మరోసారి ట్రంప్ అక్కసు.. వన్ సైడ్ డిజాస్టర్ అంటూ..!

**న్యూఢిల్లీ** ప్రజా స్వేచ్ఛ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. ఈ సారి సుంకాలపై కాకుండా కొత్త వాదనలు తెరపైకి తీసుకువచ్చారు. భారత్ ఏకపక్ష వాణిజ్య సంబంధాలను కలిగి ఉందని ఆరోపించారు. భారత్ చాలాకాలంగా అమెరికాను తన పెద్ద కస్టమర్‌గా భావించిందని.. కానీ ప్రతిగా అమెరికాకు భారత్‌లో వ్యాపారం చేసేందుకు చాలా తక్కువ అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. దశాబ్దాలుగా అసమతుల్యత ఉందని.. ఇప్పుడు భారత్ సుంకాలను తగ్గించేందుకు ప్రతిపాదించిందని.. కానీ, చాలా ఆలస్యమైందని ట్రంప్ పేర్కొన్నారు. భారత్ అమెరికాకు భారీ మొత్తంలో వస్తువులను విక్రయిస్తుందని.. అమెరికన్ కంపెనీలు అక్కడ చాలా తక్కువ ఉత్పత్తులను విక్రయించగలవన్న ట్రప్.. దీనికి భారత్ అధిక సుంకాలను విధిస్తుందంటూ ఆరోపించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు





విధించే దేశాల్లో భారత్ ఒకటని.. అమెరికన్ ఉత్పత్తులు భారత మార్కెట్‌ను చేరుకోలేకపోవడానికి ఇదే కారణమని.. దాన్ని 'పూర్తి ఏకపక్ష విపత్తు' గా విమర్శించారు. భారత్ తన చమురు, సైనిక అవసరాలను రష్యా నుంచి తీర్చుకుంటుందని.. అమెరికా నుంచి చాలా తక్కువగా కొనుగోళ్లు చేస్తుందన్నారు.ఈ పరిస్థితి వాణిజ్య అసమతుల్యతను కూడా తీవ్రతరం చేస్తుందని చెప్పుకొచ్చారు. భారతదేశం తన వాణిజ్య వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని.. కానీ అది చాలా ఆలస్యమైందని.. అమెరికా చాలా కాలంగా నష్టాలను చవిచూసిందని ట్రంప్ భావిస్తున్నారు. భారత్ తన సంకాన్ని సున్నాకి తగ్గించుకునేందుకు ముందుకువచ్చిందని.. కానీ, ఈ చర్య చాలా ముందుగానే తీసుకొని ఉండాల్సిందని.. ఇప్పుడు అది ఆలస్యమైందన్నారు. అమెరికన్ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రజలు పరిగణలోకి తీసుకోవాల్సిన కొన్ని సాధారణ వాస్తవాలన్నారు. భారతదేశం-అమెరికా సంబంధాలపై ప్రభావం రాబోయే కాలంలో భారతదేశం, అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలలో ఒత్తిడి ఉండవచ్చని ట్రంప్ తాజా ప్రకటనతో అవగతమవుతున్నది. భారత్ చాలాకాలంగా అమెరికాకు కీలకమైన భాగస్వామిగా భావిస్తుండగా.. ప్రస్తుతం వాణిజ్య లోటుపై ట్రంప్ ఇటీవల కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. సుంకాల ఉద్రిక్తతలకు సంబంధించి పరిష్కారం గుర్తించకపోతే రెండుదేశాల మధ్య సంబంధాల్లో మరింత ఉద్రిక్తతలు పెరగొచ్చని నిపుణులు భావిస్తున్నారు.

## ప్రైవేట్ ఫామ్ హౌజ్‌కు ధన్‌ఖడ్

### -అధికారిక నివాసం ఖాళీచేసినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,** ప్రజా స్వేచ్ఛ



ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ దాదాపు ఆరు వారాల తర్వాత తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఈ క్రమంలోనే దక్షిణ దిల్లీలో ఛతర్‌పుర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫామ్‌హౌస్‌కు మారారు. మాజీ ఉపరాష్ట్రపతిగా ఆయనకు అధికారిక నివాసం కేటాయించే వరకు తాత్కాలికంగా అక్కడ ఉంటారని అధికారులు తెలిపారు. ఆ ఫామ్‌హౌస్ ఐఎన్‌ఎల్‌డీ నేత అభయ్ చౌతాలాకు చెందినదిగా తెలుస్తోంది. ఆరోగ్య కారణాలు చూపుతూ.. జులై 21న జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అప్పటినుంచి ప్రజాజీవితానికి దూరంగా ఉంటు-న్నారు. ఆయన ఇప్పటివరకు పార్లమెంట్ హౌస్ సమీపంలోని ఉపరాష్ట్రపతి భవనంలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన తన సమయాన్ని కుటు-ంబ సభ్యులతో గడుపుతున్నారని, టేబుల్ -టె-న్నిస్ ఆడుతున్నారని, యోగా సాధన చేస్తున్నారని ధన్‌ఖడ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీ-వల ఆయన మాజీ ఎమ్మెల్యే పింఛనుకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1993 ఎన్నికల్లో కిషన్‌గఢ్ నుంచి కాంగ్రెస్ తరపున విజయం సాధించారు. ఆ సమయంలో రూల్స్ కమిటీకీ సభ్యుడిగానూ పనిచేశారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేలు రూ.35వేల పింఛనుకు అర్హులు. వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు ఉంటు-ంది. 70 ఏళ్లు దాటిన మాజీ సభ్యుడికి 20 శాతం, 80 ఏళ్లు దాటితే 30 శాతం అదనపు పింఛను అందుతుంది. దీంతో 74 ఏళ్ల ధన్‌ఖడ్‌కు రూ.42 వేలవరకు పింఛను లభించనుంది.

## ఎన్నికల సంఘానికి, పార్టీలకు మధ్య విభేదాలు దురదృష్టకరం



**న్యూఢిల్లీ** ప్రజా స్వేచ్ఛ

కేంద్ర ఎన్నికల సంఘానికి, వివిధ రాజకీయ పార్టీల కు మధ్య విభేదాలు దురదృష్టకరమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. బీహార్ లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రత్యేక సమగ్ర సవరణ తర్వాత ఈసీ ప్రకటించిన ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలను స్వీకరించేందుకు విధించిన సెప్టెంబర్ 1 డైడ్‌లైన్‌ను పొడిగించాలని దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది.ముసాయిదా ఓటర్ జాబితాపై ఫిర్యాదుల విషయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేయాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీకి సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. సెప్టెంబర్ 1 తర్వాత కూడా అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీవరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు ఎన్నికల సంఘం తెలిపింది. ఇదే విషయాన్ని కోర్టు పిటిషనర్‌ల వద్ద ప్రస్తావించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ ఆ రాష్ట్రంలో ఓటరు జాబితాను సవరించి ఆగస్టు 1న ముసాయిదా జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాను ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేయడంతోపాటు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1 లోగా తెలియజేయాలని కోరింది. దాంతో అభ్యంతరాలను తెలియజేయాల్సిన గడువును పొడిగించేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టులో పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఆ పిటిషన్‌లపైననే తాజాగా విచారణ జరిగింది. ముసాయిదా జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఈసీ తొలగించింది. మరోవైపు పౌరసత్వంపై అనుమానాలున్న మూడు లక్షల మందికి నోటీసులు పంపించినట్లు ఈసీ తెలిపింది.

## షాంపూలు, హైబ్రిడ్ కార్లు, ఎలక్ట్రానిక్స్‌పై తగ్గనున్న జీఎస్టీ !





**న్యూఢిల్లీ** ప్రజా స్వేచ్ఛ

కొన్ని ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గించే ఆలోచనల్లో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 175 ఉత్పత్తులపై పది శాతం పన్ను తగ్గించే అవకాశం ఉన్నది. షాంపూలు, హైబ్రిడ్ కార్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌పై ట్యాక్స్‌ను తగ్గించనున్నారు. టాల్కమ్ పౌడర్, టూత్‌పేస్ట్, షాంపూలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించనున్నారు. దీంతో హిందుస్తాన్ యునీలివర్, గోద్రేజ్ కంపెనీ ఉత్పత్తులపై సేల్స్ పెరగనున్నాయి. ఏసీలు, టీవీల్లాంటి ఎలక్ట్రానిక్ కన్స్యూమర్ ఉత్పత్తులపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో దివాళీ షాపింగ్ సీజన్ సమయంలో ఈ కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. శాంసంగ్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, సోనీ కంపెనీ ఉత్పత్తుల సేల్స్‌పై ప్రభావం పడనున్నది.పెట్రోల్ హైబ్రిడ్ కార్లపై పన్ను శాతాన్ని 28 నుంచి 18కి తగ్గించే అవకాశాలు ఉన్నాయి. ఇదొకరకంగా టొయోటా, మారుతీ సుజుకీ కంపెనీలకు శుభసూచకమే. తమ పెట్రోల్ కార్లు క్లీన్ అని , పన్ను తగ్గించాలని చాన్నాళ్లుగా ఆ కంపెనీలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. సెప్టెంబర్ 3,4 తేదీల్లో జరిగే జీఎస్టీ మండలి సమావేశాల్లో ఏయే ఉత్పత్తులపై పన్ను తగ్గే విషయం తెలవనున్నది. జీఎస్టీలో భారీగా సంస్కరణలు ఉండనున్నట్లు ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే.

## పాకిస్థాన్ ప్రధానికి చేదు అనుభవం..

### షరీఫ్‌ను పట్టించుకోని మోదీ, పుతిన్




**షాంఘై** ప్రజా స్వేచ్ఛ

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు చేదు అనుభవం ఎదురైంది. చైనాలోని తియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంఘం శిఖరాగ సమావేశాలకు ప్రపంచ దేశాధినేతలు హాజరయ్యారు. అయితే ఈ మీటింగ్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్, భారత ప్రధాని మోదీ కూడా పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఎస్‌సీవో సమావేశంలో పుతిన్, మోదీపైనే అందరి దృష్టి నిలిచింది. ఓ దశలో పుతిన్, మోదీ.. ఇద్దరూ పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ముందు నుంచే వెళ్లారు. పుతిన్, మోదీలు మాట్లాడుకుంటూ ముందుకు నడిచారు. వరుసగా నిలబడ్డ పాక్ ప్రధాని గురించి ఆ ఇద్దరూ ఆలోచించలేదు. పుతిన్, మోదీ ముందు నుంచి వెళుతుంటే పాక్ ప్రధాని షరీఫ్ వాళ్లను చూస్తూ ఉండిపోయారు. ఈ ఘటనకు చెందిన వీడియో వైరల్ అవుతున్నది. మీటింగ్ ప్రారంభానికి ముందు మోదీ, పుతిన్ హగ్ చేసుకున్నారు.ఎస్‌సీవో ప్రోసిడింగ్స్ తర్వాత పుతిన్, మోదీలు ద్వైపాక్షిక భేటీ కోసం కలిసి వెళ్లారు. పుతిన్‌తో సంభాషణ చాలా గాఢంగా ఉన్నట్లు మోదీ తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎస్‌సీవో కాన్ఫరెన్స్ వేదిక నుంచి ద్వైపాక్షిక మీటింగ్ జరిగే రిట్జ్ కార్లటన్ హోటల్ వరకు ఇద్దరూ ఒకే కారులో కలిసి వెళ్లారు. మోదీ రాక కోసం పుతిన్ పది నిమిషాలు ఎదురుచూసినట్లు తెలుస్తోంది. ఇద్దరూ సుమారు 45 నిమిషాల పాటు కారులోనే వివిధ అంశాలపై చర్చించనుకున్నారు. ఆ తర్వాత ద్వైపాక్షక భేటీలోనూ గంటకుపైగా మాట్లాడుకున్నారు.

## ఆఫ్ఘనిస్థాన్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం :





**షాంఘై** ప్రజా స్వేచ్ఛ


ఆఫ్ఘనిస్థాన్ లో భారీ భూకంపం సంభవించి 800 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపం ధాటికి తీవ్రంగా నష్టపోయిన ఆఫ్ఘనిస్థాన్‌కు అన్ని రకాల మనవతా సాయం అందించి, ఆ దేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ప్రధాని ప్రకటించారు.ఆఫ్ఘనిస్థాన్‌లో ఆదివారం అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. ఆ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.0 గా నమోదైంది. ఈ ఘోర విపత్తు ధాటికి 800 మందికి పైగా మరణించినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ 'రేడియో టెలివిజన్ ఆఫ్ఘనిస్థాన్' వెల్లడించింది. మరో 3000 మంది వరకు గాయపడినట్లు తెలిపింది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల సమయంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమైనట్లు వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్పారీ చెప్పారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని, అసమర్థ తాలిబన్ ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. ఈ ఆపద సమయంలో అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆగస్టులో అక్కడ 431 మిల్లీమీటర్ల వర్షపాతం..

### 76 సంవత్సరాల రికార్డు బద్దలు..!

**న్యూఢిల్లీ** ప్రజా స్వేచ్ఛ

ఈ ఏడాది ఆగస్టులో హిమాచల్‌ప్రదేశ్‌లో భారీగా వర్షాపాతం నమోదైంది. దాంతో 76 సంవత్సరాల రికార్డు బద్దలైంది. 1901 నుంచి ఈ ఆగస్టులో తొమ్మిదోసారి అత్యధిక వర్షపాతం (431.3 మిల్లీమీటర్లు) నమోదైంది. 1949 నుంచి ఆగస్టులో అత్యధిక వర్షపాతం నమోదవడం ఇదే తొలిసారి. గతంలో అత్యధిక వర్షపాతం (542.4 మి.మీ) 1927లో నమోదైంది. సిమ్లా వాతావరణ కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో హిమాచల్‌ప్రదేశ్‌లో 256.8 మిల్లీమీటర్ల వర్షపాతం సాధారణంగా పేర్కొంటారు. కానీ, ఈ సారి 431.3 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. సాధారణం కంటే 68శాతం ఎక్కువ. ఈ సమయంలో కాంగ్రా జిల్లాలో అత్యధికంగా 816.2 మి.మీ వర్షపాతం నమోదవగా.. అత్యల్పంగా లాహౌల్-స్పితి జిల్లాలో 129.7 మి.మీ వర్షపాతం రికార్డయ్యింది. బిలాస్‌పూర్, చంబా, కిన్నౌర్, కులు, మండి, సిమ్లా, సోలన్, ఉనా జిల్లాల్లో ఆగస్టులో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం



నమోదైందని వాతావరణశాఖ డేటా పేర్కొంది. హమీర్‌పూర్, కాంగ్రా, సిర్మౌర్ జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైనట్లుగా తెలిపింది.ఈ రాష్ట్రంలో సెప్టెంబర్ 7 వరకు వర్షాకాలం సీజన్ ఉంటుందని సిమ్లా వాతావరణ కేంద్రం పేర్కొంది. రాబోయే రోజుల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉనా, బిలాస్‌పూర్, కాంగ్రా, సిమ్లా, సోలన్, సిర్మౌర్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. హమీర్‌పూర్, చంబా, కులు, మండి, కిన్నౌర్, లాహౌల్-స్పితి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. సెప్టెంబర్ 2న కాంగ్రా, మండి, సిర్మౌర్‌లకు రెడ్ అలర్ట్.. మిగతా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 3న సిమ్లా, సిర్మౌర్, కిన్నౌర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో సాధారణ, సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం వాతావరణశాఖ అంచనా వేసింది. వర్షాలు, వరదల కారణంగా జూన్ 20 నుంచి ఆగస్టు 31 వరకు రాష్ట్రంలో 320 మంది ప్రాణాలు కోల్పోయారు. 379 మంది గాయపడ్డారు. 40 మంది ఆచూకీ ఇప్పటి వరకు దొరకలేదు. ఈ సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 154 మంది మరణించారు. ఇప్పటివరకు 4,569 ఇండ్లు, దుకాణాలు కొండచరియలు విరిగిపడడం, వరదల కారణంగా దెబ్బతిన్నాయి.

## కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది

(మొదటి తరువాయి)

మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత..? అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత..? అనేది తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కి చేరిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయినా.. కుటుంబ కలహాలను తమపై రుద్దడం ఏంటంటూ కవితపై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఏమీ తప్పు చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ అనగానే ఎందుకు జంకుతున్నారంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వారు తప్పు చేయక పోతే విచారణ ఎదుర్కోవాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. ఆయనపై అప్పటి సీఎం కేసీఆర్ బాధ్యతగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆ సమయంలోనే కల్వకుంట్ల కవిత సైతం ఎందుకు మాట్లాడ లేదు..? అంటూ టీ–పీసీసీ చీఫ్ సందేహం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్, అనంతరం కవిత అమెరికా పర్యటనకు వెళ్లి ఒక అవగాహన కదుర్చుకొని.. అంతర్గత కలహాలతో హరీష్‌రావును టార్గెట్ చేశారని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. కేసిఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని గతంలో చెప్పిన కవిత.. ఆ దెయ్యాలు హరీశ్ రావు, సంతోష్ రావేనా..? ఇంకా ఎవరెవరు ఉన్నారో స్పష్టం చేయాలంటూ ఆమెను డిమాండ్ చేశారు. కవిత మాటలు నిజమా..? ఆదివారం అసెంబ్లీ మాట్లాడిన హరీశ్ రావు మాటలు నిజమా..? అనేది వారు స్పష్టం చేయాలంటూ పీసీసీ చీఫ్ మహేష్ డిమాండ్ చేశారు. కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని రుజువైందని ఆయన పేర్కొన్నారు.మొదటి దఫా ప్రభుత్వంలో హరీష్ రావు తప్పు చేస్తే కెసిఆర్ ఎందుకు చర్య తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

(మొదటి తరువాయి)



జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు– చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కసరత్తు

(మొదటి తరువాయి)

ఎంపీలపై ఉంచినట్టు– పార్టీ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా దీనికి ఒకరోజు ముందు సెప్టెంబర్ 8న ఎన్డీయే ఎంపీలందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిన్నర్ ఇవ్వనున్నారు. ఓటింగ్ పక్రియపై అవగాహన కోసం ఎంపీలందరికీ మూడు రోజుల పాటు– వర్క్‌షాప్‌ను ఎన్డీయే కూటమి నిర్వహించనుంది. బ్యాలెట్‌ను కరెక్ట్‌గా మార్క్ చేయడం, ఎన్నికల అధికారికి ఇచ్చే పెన్‌ను తప్పనిసరిగా ఉపయోగించడం, చెల్లని ఓట్లకు అవకాశం ఇవ్వకుండా ఏవిధంగా బ్యాలెట్‌ను సరిగా ఫోల్డ్ చేయాలనే దానిపైన వర్క్‌షాప్‌లో వివరిస్తారు. సీక్రెట్ బ్యాలెట్ ఎన్నిక కావడంతో విప్ అనేది వర్తించదు. ఆ దృష్ట్యా చెల్లని ఓట్లను, క్రాస్ ఓటింగ్‌ను నిరోధించడంపై ఎన్డీయే ప్రధానంగా దృష్టి సారిస్తోంది. తమకున్న 425 ఎంపీల బలానికి తోడు అదనపు మద్దతు పొందేందుకు కూడా కూటమి నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అభ్యర్థి గెలుపునకు అవసరమైన మెజారిటీ– మార్క్ 391 ఓట్లు– కాగా, ఎన్డీయేకు 425 ఓట్ల బలం ఉంది. 11 మంది ఎంపీలున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎన్డీయేకు మద్దతు ప్రకటించింది. కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బరిలో ఉండగా, ఆయనపై పోటీ–కి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష

## భారత్, రష్యాలది బలమైన స్నేహం

(మొదటి తరువాయి)

ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు– చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్–రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ– కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్–రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## కేసీఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

(మొదటి తరువాయి)

మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు– రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ–ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

(మొదటి తరువాయి)

అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర’ ముగింపు సందర్భంగా ’ఇండియా’ కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన ’గాంధీ సే అంబేద్కర్’ మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ ’ఓటరు అధికార్ యాత్ర’ చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ’ప్రత్యేక సమగ్ర సవరణ’ పక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ పక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు– హెచ్చరించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు– దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు– హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు.

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి తరువాయి)

ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు–దనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు– ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

(మొదటి తరువాయి)

అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు– అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు– సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్పారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. ’అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు–ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు– ఎదుర్కొంటు–న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి’ అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు–ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు– చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు– పేర్కొన్నారు.

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

(మొదటి తరువాయి)

పెంపకానికి 122 కోట్లు– విడుదల చేశామని డిప్యూటీ–సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ– సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷–లాంట్ లు ఏర్పాటు– చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ–శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు– వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు– తెలిపారు. హై–టె–క్ సిటీ– పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ– సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు– ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ– పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు– తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు.

## బతుకమ్మ పండుగకు అంతర్జాతీయగుర్తింపు

(మొదటి తరువాయి)

ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మ వేడుకల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రచారం కల్పిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ పండుగ గురించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి దేశవిదేశాలకు తెలిసేలా చేస్తామన్నారు. పర్యాటకశాఖ, మహిళలను భాగస్వామ్యం చేస్తూ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. అలాగే పండగ నిర్వహణకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

## సంపాదకీయం

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !


కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహారాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూనుకుంది. రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్దతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమీషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివవ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

**ఎంపీలు ఆత్మప్రభోదానుసారం ఎన్నికల్లో ఓటు వేయాలి**
**ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**
**53 ఏండ్లు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశా : జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి విజయం కోసం పార్లమెంటు సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. దేశంలో రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీ ప్రయత్నిస్తోందనీ, ఇండియా కూటమి దానికి భిన్నంగా రిజర్వేషన్ల పెంపు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్నదని తెలిపారు. ఈ విధానాల ప్రాతిపదికగానే ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు సహా సీపీఐ జాతీయ నాయకులు నారాయణ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు నేల నుంచి నీలం సంజీవరెడ్డి, పి.వి నరసింహారావు, జైపాల్‌రెడ్డి, వెంకయ్య నాయుడు వివిధ దశలు, సందర్భాల్లో క్రియాశీల పాత్ర పోషించారని సీఎం చెప్పారు. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ఉనికి ప్రశ్నార్థకమైందన్నారు. దేశంలో అత్యధిక జనాభా మాట్లాడే రెండో భాషగా తెలుగు ఉందనీ, జాతీయ రాజకీయాల్లో కూడా తెలుగువారికి అంతటి గుర్తింపు ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు వ్యక్తిని ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బలపరిచి, జాతీయ




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

స్థాయిలో తెలుగుజాతి గౌరవం పెరిగేలా చూడాలని తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల అధ్యక్షులు చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కే చంద్రశేఖర్‌రావు, పవన్‌కళ్యాణ్‌లను కోరారు. తెలుగు రాష్ట్రాల నుంచి 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓటు వేయాలని కోరారు. ఉప రాష్ట్రపతిగా ధన్‌కడ్ రాజీనామా తర్వాత దేశ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. 18 ఏండ్లకు వయోజన ఓటు హక్కుతో రాజీవ్‌గాంధీ ప్రజాస్వామ్యంలో అందరినీ భాగస్వామ్యం చేశారనీ, కానీ ఇప్పుడు ఓట్ల చోరీతో నెగ్గాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 53 ఏండ్లుగా రాజ్యాంగానికి లోబడి వివిధ హెూదాల్లో పనిచేశారని వివరించారు. ప్రజస్వామ్య, రాజ్యాంగ హక్కులకు భంగం వాటిల్లుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అంబేద్కర్ విధానాలపై సంపూర్ణ విశ్వాసం కలిగిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పెద్దల సభను నడిపిస్తే అది తెలుగువారికి గొప్ప గౌరవంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సమయంలో తన వంతు కర్తవ్యంగా గళమెత్తుతున్నానని తెలిపారు. 53 ఏండ్లుగా నిబద్ధతతో రాజ్యాంగ స్ఫూర్తితో పని చేశాననీ, తాను ఏ రాజకీయ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి పోటీపడుతున్నాననీ, తనకు ఓటు వేయాలని వ్యక్తిగతంగా పార్లమెంటు సభ్యులందర్నీ కోరతానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాసిన లేఖను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్కమార్క, ఎంపీ మల్లురవి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌లు విడుదల చేశారు.

# మీకు కన్నడ తెలుసా'?..

### -కర్నాటక సీఎం ప్రశ్నకు రాష్ట్రపతి ఏం చెప్పారంటే..?

న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ
దక్షిణాదిలో పర్యటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మైసూర్‌లోని అలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇదే కార్యక్రమంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య, ప్రెసిడెంట్ ముర్ము మధ్య ఆసక్తికర సంభాషణ సాగింది. రాష్ట్రపతిని ఆయన 'మీకు కన్నడ తెలుసా?' అని అడిగారు. అందుకు నవ్వుతూ 'లేదు' అని సమాధానమిచ్చారు ప్రెసిడెంట్. మూడు రోజుల పర్యటనలో భాగంగా



సోమవారం ఉదయం ద్రౌపది ముర్ము మైసూర్ విమానాశ్రయం చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు వద్ద గవర్నర్ థావర్చంద్ గెహ్లాట్, సీఎం సిద్ధరామయ్య ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత ఏఐఐఎస్‌హెచ్ డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్నారు ముర్ము. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కన్నడలో ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం రాష్ట్రపతి వైపు చూసి నవ్వుతూ మీకు కన్నడ తెలుసా? అని అడిగారు. అందుకు ముర్ము నవ్వుతూ.. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రికి నా మాతృభాష కన్నడ కాదని తెలియజేస్తున్నా. అయితే.. నాకు దేశంలోని అన్ని భాషలు, సంస్కృతులు, పద్ధతులను ఇష్టపడుతాను. ప్రతి భాష పట్ల నాకెంతో గౌరవం ఉన్నాయి. ప్రతి ఒక్కరు తమ మాతృభాషను బతికించుకునేందుకు పాటుపడుతుంటారు. తమ సంస్కృతి, సంప్రదాయాలను తమ పిల్లలకు వారసత్వంగా నేర్పిస్తారు. అలా చేస్తున్నందుకు అందరికీ నా అభినందనలు. ఇక కన్నడ విసయానికొస్తే.. కచ్చితంగా నేర్చుకునేందుకు ప్రయత్నం చేస్తాను' అని బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటక మంత్రులు, సీనియర్ నాయకులు, బీజేపీ ఎంపీ యుధ్‌వీర్ వడియార్, మైసూర్ రాజు వంశస్థులు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లు 1.86 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ
జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి. ఆగస్టు నెలలో రూ.1.86 లక్షల కోట్లు వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.75 లక్షల కోట్లతో పోలిస్తే 6.5 శాతం అధికమైనప్పటికీ, జూలై నెలలో వసూలైన రూ.1.96 లక్షల కోట్లతో పోలిస్తే భారీగా తగ్గాయి.




గత నెలలో వసూలైనదాంట్లో దేశీయంగా రూ.1.37 లక్షల కోట్లు వసూలవగా, దిగుమతులపై పన్ను విధించడంతో రూ.49,354 కోట్లు సమకూరాయి. జీఎస్టీ రిఫండ్స్ ఏడాది ప్రాతిపదికన 20 శాతం తగ్గి రూ.19,359 కోట్లకు పరిమితమయ్యాయి.

**తెలంగాణలో 5,103 కోట్లు**

గడిచిన నెలలో తెలంగాణలో రూ.5,103 కోట్ల జీఎస్టీ వసూలయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.4,569 కోట్లతో పోలిస్తే 12 శాతం వృద్ధి నమోదైంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోనూ రూ.3,989 కోట్లు వసూలైనట్టు కేంద్రం తాజాగా వెల్లడించింది.


# కెరీర్ అత్యుత్తమ ర్యాంకుకు ప్రజ్ఞానంద

చెన్నై ప్రజా స్వేచ్ఛ
భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద ఫిడే క్లాసికల్ రేటింగ్స్‌లో కెరీర్‌లోనే అత్యుత్తమ స్థానానికి చేరుకున్నాడు. ఫిడే తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ చెన్నై చిన్నోడు.. 2785 ఎలో రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానానికి ఎగబాకాడు. క్లాసికల్ విభాగంలో భారత్ తరఫునా ఇదే హయ్యస్ట్ ర్యాంకింగ్. చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్ (2839) అగ్రస్థానంలో కొనసాగుతుండగా అమెరికా ఆటగాళ్లు హికారు నకమురా (2,810), ఫాబియానొ కరువాన (2,789) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. ఇటీవలే ముగిసిన సింక్‌ఫీల్డ్ కప్‌లో రెండో స్థానంతో ముగించడం ప్రజ్ఞానందకు కలిసొచ్చింది. భారత ఆటగాళ్లలో తెలంగాణ కుర్రాడు అర్జున్ ఇరిగేసి (2,771 పాయింట్లు) ఐదో స్థానంలో ఉండగా వరల్డ్ చాంపియన్ గుకేశ్ (2,767) ఆరో స్థానంలో నిలిచాడు.



# రెండ్రోజుల్లో వరద నష్టం నివేదిక

- ఆ వివరాలతో ఢిల్లీకి డిప్యూటీ సీఎం
- వరద సహాయక చర్యలు, మరమ్మతు పనుల్లో వేగం పెంచండి
- కలెక్టర్లకు రూ.10 కోట్ల నిధులు
- మృతుల కుటుంబాలకు తక్షణ సాయం
- నీటి సంఘాల పునరుద్ధరణపై నివేదిక ఇవ్వండి
-వరదలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్
భారీవర్షాలు, వరదలతో ఇటీవల దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టాలనీ, విద్యుత్ సబ్‌స్టేషన్ల పునర్నిర్మాణ పనుల్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు (ఎస్డీఆర్ఎఫ్) ఉన్నా నిబంధనల ప్రకారం వాటిని ఖర్చు చేయడంలో ఎందుకు అలసత్వం చూపుతున్నారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లినా, కేంద్రం అందించిన సహాయ సహకారాలపై ఆరా తీశారు. ఆ సమయంలో కేంద్రం ప్రకటించిన మేరకు హామీలు నెరవేర్చలేదని అధికారులు వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ, పశు సంవర్ధక, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్యారోగ్య, విద్యుత్ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టంపై రెండ్రోజుల్లో సమగ్ర నివేదికలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వీటిని తీసుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతత్వంలోని బందం ఈ నెల నాలుగో తేదీ ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి అందజేయాలని దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టాలపై ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండి పడిందని అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దష్టికి తీసుకొచ్చారు. ఇందుకు సీఎం స్పందిస్తూ చిన్న నీటి పారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనీ, ఆర్ఆర్ఆర్, ప్రధానమంత్రి క్రిషి సంచారు యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకొని చిన్న నీటి వనరులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. గతంలో నీటి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల వారీగా సంఘాలు ఉండేవని గుర్తుచేశారు. నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించిన నిబంధనలు పరిశీలించి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దానిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.


## పదవి విరమణ పొందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దంపతులను సన్మానించిన

సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వర్యులు



ప్రజా స్వేచ్ఛ . జిల్లా ప్రతినిధి.
వనపర్తి పట్టణం 30 వ వార్డుకి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు శ్రీనివాసులు పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయన భార్య లక్ష్మీ ప్రసన్న దంపతులను ఇంటికి వెళ్లి సన్మానించిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. అనంతరం కుటుంబ సభ్యులతో అందరితో కలిసి మెలిసి సంతోషంగా ఉండాలని ముచ్చటించారు. మాజీ మంత్రి గారి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, రైతు సమితి అధ్యక్షులు నరసింహా, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, శేఖర్, చిట్యాల రాము ,స్వామి సురేందర్ రెడ్డి, పాపన్న, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి ,ఎల్ల గౌడ్, మురళి గౌడ్ గోపాల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి, కుమ్మరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాస్కట్ బాల్ టోర్నమెంట్ కి ఎంపికైన కేజీఆర్ స్కూల్ విద్యార్థిని



జగిత్యాల జిల్లా ప్రజా స్వేచ్ఛ
ఇటీవల గద్వాల జిల్లా ఉత్తనూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కట్ బాల్ టోర్నమెంట్ లో 75 జూనియర్ ఛాంపియన్ షిప్ టీమ్ కి మెరుగైన ప్రతిభ కనబరిచిన కేజీఆర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న వడ్డేపల్లి సుధన్వి జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. జగిత్యాల జిల్లా నుంచి జాతీయస్థాయికి తమ విద్యార్థి ఎంపిక కావడం ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి విద్యార్థిని ని అభినందించారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల సెప్టెంబర్ 2 నుంచి 9వ తేది వరకు పంజాబ్ లోని లూథియానా లో జరగనున్నాయి. స్కిర్మీస్ బాస్కట్ బాల్ అకాడమీ ఫౌండర్ (skirmish basketball academy) శ్రీరామ్, సంపత్, విజ్ఞాన్, ఇచ్చిన కోచింగ్ లో ప్రతిభను కనబరిచి నేషనల్ బాస్కట్ బాల్ టోర్నమెంట్ టీంకు సెలక్ట్ అయ్యానని విద్యార్థిని పేర్కొన్నారు. జగిత్యాల నుంచి సుధన్వి నేషనల్ టోర్నమెంట్ లో పాల్గొననుంది. విద్యార్థి నేషనల్ టోర్నమెంట్ కు ఎంపిక కావడంతో పలువురు అభినందించారు.

## వినాయక చవితి నవరాత్రుల లో నిత్యా అన్నప్రసాద వితరణ

ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్)
శ్రీ కృష్ణ నగర్ ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. శ్రీ కృష్ణ నగర్ "ఏ" బ్లాక్ లో గణేశుడు అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో గత 35 సంవత్సరములుగా వేడుకలు నిర్వహిస్తూ నిత్యా అన్నప్రసాద వితరణ చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ గారి భార్య మాగంటి సునీత గారు మరియు కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ గణేషుడిని దర్శించుకొని అసోసియేషన్ సభ్యులను అభినందించారు.

## పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

గౌని.సుదర్శన్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆల్వాల



ప్రజా స్వేచ్ఛ వనపర్తి. జిల్లా ప్రతినిధి.
పండుగలు, ఉత్సవాలు,ప్రజల మద్య ఐక్యతకు, సోదరబావాన్ని పెంపొందించేందుకు వేదిక కావాలని ఆల్వాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌని.సుదర్శన్ రెడ్డిఅన్నారుఈ సందర్బంగా అయన మాట్లాడుతువినాయక పండుగ సందర్బంగారాష్ట్ర, జిల్లా, మండల,గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు భారత సంస్కృతి, సంప్రదాయాలు, ప్రపంచానికే ఆదర్శమన్నారు.కులమతాల కతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసినిర్వహించుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ భారతదేశంలో జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారుగణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడమే కాకుండా,పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం,అందరిని ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమని,ఈ ఆనవాయితినుభవిష్యత్తులోనూ కొనసాగించి ప్రజల్లో ఐక్యతను పెంపొందించాలని సూచించారు.వినాయక చవితి సందర్బంగా మరొక్కసారి గ్రామ ప్రజలందరికి పేరు పేరు నా శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెట్ పల్లి సబ్ డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ టి ఎస్ ఎన్ పి డీ సీ ఎల్ దురిశెట్టి మనోహర్ కు సన్మానం



మెట్ పల్లి ప్రజా స్వేచ్ఛ
మెట్ పల్లి సబ్ డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న దురుశెట్టి మనోహర్ ఈరోజు మెట్ పల్లి పట్టణంలో విదిత్ రెడ్డి గార్డెన్స్ లో ఉద్యోగ విరమణ వేడుకల కార్యక్రమం తోటి ఉద్యోగులు మరియు ఆత్మీయుల మధ్యన చేపట్టగా వారికి టీపీసీసీ నాయకులు మాజీ సర్పంచ్ హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్ పల్లి మండలాల్లో మరియు ఇతర కేంద్రాల్లో రైతులకు వృత్తిలో భాగంగా చేసిన సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నేతలు ఖమ్మం నాగరాజు, చింతలపేట యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ముక్కెర మల్లేష్ , యాదవ్ వి డి సి చైర్మన్ ఎషాల శేఖర్, లింగారెడ్డి, మేడిపల్లి మాజీ సర్పంచ్ కుమారుడు ముగ్గు గణేష్,యువ నాయకుడు మధ్యవేణి వెంకీ, మునిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రి ప్రైమరి స్కూల్ టీచర్ గా,అంగన్వాడీ టీచర్ ను తీసుకోవాలి

కమిషనర్ సృజన కి వినతిపత్రం



ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి.
హైదరాబాద్ డైరెక్టర్ కమిషనర్ ఆఫీసులో సోమవారం కమిషనర్ సృజన ని టి ఎన్ జి ఓ ఎస్ అంగన్వాడి జిల్లా నాయకులు 33 జిల్లాల లీడర్స్ కలవడం జరిగినది.ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ గా,అంగన్వాడీ టీచర్స్ ను తీసుకోవాలని కోరడం జరిగినది.అలాగే అదనపు పనులు మాకు చెప్పొద్దని ఆయా పోస్టులను భర్తీ చేయాలని కాళీ టీచర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరడం జరిగినది.అలాగే స్మార్ట్ ఫోన్లు 5జి ఇవ్వాలని కోరగా 15 రోజుల్లో ఇస్తామని హామీ ఇచ్చారు.ఇప్పుడు కొత్తగా వచ్చిన యూనిఫామ్ బాగాలేవని కూడా సృజన కి వివరించడం జరిగినది. ఇంటి అద్దెలు గ్యాస్ బిల్లులు కూరగాయల బిల్లుల గురించి కూడా అడగడం జరిగినది. అదనపు పనుల భారం నుండి మినహాయించడం వల్ల ప్రీ స్కూల్ మేము పర్ఫెక్ట్ గా చెప్తామని, హామీ ఇవ్వడం దానికి గాను, సృజన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యాక్రమంలో, టి ఎన్ జి ఓ ఎస్ అంగన్వాడీ అధ్యక్షురాలు జి.పద్మ, ఉపాధ్యక్షురాలు స్వర్ణలత,జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు


## ఓపిడిఎస్ విధానాన్ని అమలుపరచాలని కలెక్టర్ కు వినతిపత్రం



ప్రజా స్వేచ్ఛ వనపర్తి
టీజి ఈజెఏసి వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, ఉద్యోగులకు సి పి ఎస్ విధానాన్ని రూపుమాపి,ఓ పి డి ఎస్ విధానాన్ని అమలుపరచాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర టిజీఈజెఎసిరాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇందులో జేఏసీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్ కుమార్, జిహెచ్ఎం వర ప్రసాదరావు, జేఏసీ నాయకులు రవి ప్రసాద్ గౌడ్ , మద్దిలేటి, అనిల్ కుమార్, శ్రీనివాసరావు, భాను ప్రసాద్,చంద్రశేఖర్,నాగేందర్, నాగరాజు,సి ఎస్ రాజు, మహేష్,భాస్కర్,ఏసేపు, అబ్బాస్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి పార్ధీవ దేహానికి, పూలమాల వేసి నివాళులు అర్పించిన

-సం.చెన్నకేశవ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్



ప్రజా స్వేచ్ఛ వనపర్తి. జిల్లా ప్రతినిధి.
కొత్తకోట పట్టణ కేంద్రంలోని పదకొండవ వార్డుకు చెందిన కురుమన్న ముదిరాజ్ అకాల మరణం చెందడంతో, విషయం తెలుసుకున్న కొత్తకోట మాజీ సర్పంచ్ ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి, నేడు వారి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేసారు.ఇట్టి కార్యక్రమంలో కొత్తకోట మండల మాజీ వైస్ ఎంపిపి గుంత మల్లేష్, పదకొండవ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంచార్జీ నారమాన్ అయ్యన్న,ఎయంసి మాజీ డైరెక్టర్ తిమ్మన్న యాదవ్, మాజీ కౌన్సిలర్ మన్యం యాదవ్,ఒకటవ వార్డు మాజీ సభ్యులు రాజు కూమార్ రెడ్డి, కార్తీక్ కూమార్ రెడ్డి, లావణ్య కృష్ణ,మాజీ కౌన్సిలర్ మన్యం యాదవ్, చర్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కవింధర్ రెడ్డి,రాజ్ కుమార్,చింటు, మహేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల వేడుకలలో సందర్భముగా రజక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం...



దోమకొండ- ప్రజా స్వేచ్ఛ
కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో గణపతి నవరత్రుల ఉత్సవాల భాగంగా రజక సంఘం 19 వ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి మండపంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద విస్తారణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దలు, యువత మహిళలు చిన్నపిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

-నూతన మున్సిపాలిటీలకు శాశ్వత భవనాలు
-అత్యవసర అభివృద్ధి పనులకు వెంటనే నిధులు
-సెప్టెంబర్ 10న బంధం కొమ్ము, తెల్లాపూర్ రిజర్వాయర్ల ప్రారంభం
-కానుకుంట రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు
-ఇస్నాపూర్ డంపు యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం
-వర్షాలకు దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టండి.
-సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు,డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు,హెచ్ఎండబ్ల్యూఎస్ విద్యుత్ శాఖ,ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటైన ఇంద్రేశం, జిన్నారం, ఇస్నాపూర్,గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు నూతన మున్సిపాలిటీల పరిధిలోని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకొని రాగా జిహెచ్ఎంసి అధికారులతో చర్చించి రాంకీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ ప్లాంటుకు చెత్తను తరలించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు ఇస్నాపూర్ చౌరస్తాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విశాలమైన ప్రాంగణంలో మున్సిపల్ కార్యాలయం నిర్మించేందుకు ప్రణాళిక పొందిస్తున్నట్లు తెలిపారు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ పరిధిలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స ఆధ్వర్యంలో నిర్మించిన నూతన రిజర్వాయర్లను సెప్టెంబర్ 10వ తేదీన ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. నూతన రిజర్వాయర్లు ద్వారా సమీప కాలనీల ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు గుమ్మడిదల నుండి కానుకుంట రహదారి మరమ్మతు పనులు ప్రారంభించామని తెలిపారు. వర్షాకాలం ముగిసిన వెంటనే శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టనున్నట్లు తెలిపారు గత రెండు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా నియోజకవర్గ పరిధిలో ధ్వంసమైన రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## ఐఐఐడీ ఐ3 సిరీస్-6లో పాల్గొన్న గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

-జెఎన్ఏఎఫ్ఏయూలో నిర్వహించిన ఐఐఐడీ




**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**

ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ) ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ) హైదరాబాదులో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఐ3 సిరీస్-6లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఏడో సెమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారుహైదరాబాదు చుట్టుపక్కలున్న ఆర్కిటెక్చర్ విద్యార్థులు, నిపుణులను ఓ వేదిక మీదకు తీసుకొచ్చి,వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి ఈ వేదిక దోహదపడింది. ప్రముఖ అభ్యాపసకులతో ప్రత్యక్ష పరస్పర చర్య ద్వారా వర్ధమాన ఆర్కిటెక్టులు, డిజైనర్లలోని డిజైన్ ప్రక్రియ యొక్క సూక్ష్మ నైపుణ్యాలను బహిర్గతం చేయడం లక్ష్యంగా ఐ3 సిరిస్-6ను నిర్వహించారు బొమ్మారెడ్డి శ్రీధర్ రెడ్డి, మేఘనా దులాని గెహెన్వర్, మానస దేవభక్తునితో సహా ప్రముఖ ఆర్కిటెక్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. సమకాలీన డిజైన్ సవాళ్లు,వినూత్న పరిష్కారాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాలతో ముగిసిన ఈ కార్యక్రమం, వక్తలతో విద్యార్థులు సన్నిహితంగా సంభాషించడానికి, వృత్తిపై లోతైన దృక్పథాలను పొందేందుకు వీలు కల్పించింది. గీతం తరఫున అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. స్నిగ్ధ రాయ్ విద్యార్థులను సమన్వయం చేశారు ఈ కార్యక్రమంలో దాదాపు 10-12 ఆర్కిటెక్చర్,డిజైన్ కళాశాలలకు చెందిన 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.విభిన్న ఆలోచనలు,అభ్యాసాలకు ఇదో వేదికగా తోడ్పడడమే గాక, ఔత్సాహికఆర్కిటెక్టులలో ప్రొఫెషనల్ నెట్ వర్కింగ్, సహకార అభ్యాసానికి బాటలు వేసిన ఓ సుసంపన్నమైన అనుభవంగా మిగిలింది.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యల పై బిజెపి పార్టీ నేతల నిరసన దిష్టి బొమ్మ దగ్ధం




**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద శేరిలింగంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ తల్లి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, నాగుల గౌడ్, జిల్లా నాయకులకు కృష్ణంరాజు, దుర్గాప్రసాద్, మాణిక్ రావు, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, జితేందర్, మహేష్ యాదవ్, నర్సింగ్ యాదవ్, నరసింహచారి, సీతారామరాజు, గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, జితేందర్లను పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమంగా అడ్డుకుని అరెస్ట్ చేసి నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలించడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి భూషణ్ రెడ్డి, ప్రసాద్, రాజు శెట్టి, రాజి రెడ్డి, శ్రీనివాస్, శివరాం, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం భవనం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్ భవనముకు నూతన లిఫ్ట్ ఏర్పాటు చేయాలని,పెయింటింగ్స్ వేయించాలని సభ్యులు కార్పొరేటర్ ని కోరడం జరిగింది.స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని సీనియర్ సిటిజన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బసవయ్య,కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాంబశివరావు,కాలనీ మాజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర్మారావు,కాలనీ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరామచంద్ర మిషన్ యోగ డాక్టర్ శివప్రసాద్,సీనియర్ సిటిజన్ ఫొరం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నరసరాజు,ట్రెజరర్ శివాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర్తి, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ్ కుమార్,కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి,కృష్ణ, చంద్రశేఖర్,కాలనీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్,శ్రీధర్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు


## మక్తా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా గ్రామంలో 1983 నుండి ప్రారంభం అయిన విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల ఉత్సవాలని మక్తా యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతీ సంవత్సరం వేడుకగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు జరుపుతూ వస్తున్న పరంపరలో సోమవారం రోజున మక్తా లో గణేశుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. అన్న వితరణ దాత శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ చే అన్నదానంను నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు, సందీప్ మహరాజ్, శ్రావణ్ నాయుడు లను శాలువా లతో సత్కరించి స్వామి వారి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకు ఉండాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దయానంద్ ముదిరాజ్, గణేశ ముదిరాజ్, తండ రాము గౌడ్, జజేరావ్ శ్రీనివాస్, కొంచె శివరాజ్, జర్నలిస్ట్ రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆరంభ్ టౌన్షిప్ గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్





**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి**

బి ఆర్ ఎస్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ పాపిరెడ్డి కాలనీ ఆరంభ్ టౌన్షిప్ లో జరిగిన గణపతి పూజలో పాల్గొనటం జరిగింది.ఈ సందర్భంగా రవి యాదవ్ ఆరంభ్ టౌన్షిప్ అసోసియేషన్ సభ్యులని,ఉత్సవ కమిటీ సభ్యులని మరియు మండపాన్ని అలంకరించిన నవ్య శ్రీ నీ సన్మానించారు ,అనంతరం రవి యాదవ్ మాట్లాడుతూ ఆ గణనాథిడి ఆశీషులు అందరి మీద ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని అన్నారు. గణేష్ ఉత్సవం అంటేనే చుట్టు పక్కన వాళ్ళు బంధుమిత్రులు అందరూ కలిసి చేసుకునే పండుగ ఈ గణేష్ ఉత్సవం చిన్న పెద్ద తేడా లేకుండా డోలు బాజాలతో నృత్యాలతో గణనాధుని పూజించడం చాలా అద్భుతంగా ఉంటుంది. కులమత బేధాలు లేకుండా జరుపుకునే పండుగనే ఈ గణేష్ ఉత్సమని తెలుపుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మరోజు పవన్,సుశీల,అజయ్,అనీల్, సుధా,బస్సవయ్య, సుధాకర్,శ్రీనివాస్,రవి, కవిందర్, మధుసూదన్ రెడ్డి, రాజేష్,సూరిబాబు,వాసు, గుప్త,గోపి రెడ్డి,రవీందర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక నవరాత్రుల్లో భాగంగా పండపాలను సందర్శించిన మాజీ వైస్ చైర్మన్



**ప్రజా స్వేచ్ఛ ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని బంజారా యూత్ సభ్యులు ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని బంజారా యూత్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు సోమవారం పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానవత్ రెడ్డినాయక్ కుటుంబ సమేతంగా మండపాలను సందర్శించారు. అనంతరం గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నవరాత్రుల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా అభివృద్ధి పనులు

-చందూలాల్ సేవలను అభినందించిన కాలనీవాసులు



**ప్రజా స్వేచ్ఛ భైంసా ప్రతినిధి**

పట్టణంలోని నాలుగో వార్డ్ లో ముమ్మరంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి తాజా మాజీ కౌన్సిలర్ చందులాల్ ఆధ్వర్యంలో మురికి కాలువలు నిర్మాణం కాల్వాల పూడికల తొలగింపు ముమ్మరంగా కొనసాగుతుంది, సోమవారం మున్నూరు కాపు సంఘం సమీపంలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా భారీగా వరద నీరు వచ్చి చేరడంతో తక్షణమే స్పందించిన కౌన్సిలర్ చందులాల్ అధికారుల కు సమాచారం చేరవేసి మురికి కాలువల శుభ్రం తో పాటు బ్రిడ్జి నిర్మాణానికి పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా కాలనీవాసులు చందులాల్ సేవలకు ధన్యవాదాలు తెలిపారు, వీరి వెంట ఆత్మా డైరెక్టర్ సందడి రాజేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు,

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 600 పాయింట్లు జంప్..!



న్యూఢిల్లీ,
దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించడంతో మార్కెట్లు పుంజుకున్నాయి. నిఫ్టీ ఆటో ఇండెక్స్ 2.7శాతం పెరగడంతో మార్కెట్‌కు దన్నుగా నిలిచింది. క్రితం సెషన్‌తో పోలిస్తే బెంచ్ సెన్సెక్స్ 79,828.99 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 79,818.38 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 80,406.84 పాయింట్లకు చేరింది. చివరకు 554.84 పాయింట్ల లాభంతో 80,364.49 వద్ద ముగిసింది.నిఫ్టీ 198.20 పాయింట్లు పెరిగి 24,625.05 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,681 షేర్లు లాభపడగా.. 1,320 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, హీరో మోటార్స్, ఐచర్ మోటార్స్ లాభపడగా.. సన్ ఫార్మా, ఐటీసీ, హెచ్‌యూఎల్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఆటో 2.7శాతం వృద్ధిని నమోదు చేసింది. ఆ తర్వాత కన్స్యూమర్ డ్యూరబుల్స్ 2.2 శాతం పెరిగాయి. మిడ్ క్యాప్ 2 శాతం, స్మాల్-క్యాప్ సూచీ 1.7 శాతం పెరిగాయి. ఐటీ, మెటల్, ఎనర్జీ, ఆయిల్, గ్యాస్ సూచీలు ఒక్కొక్కటి 1.3శాతం నుంచి 1.6 శాతానికి పైగా పెరిగాయి. బ్యాంకులు, ఫైనాన్షియల్ సూచీలు మోస్తరు లాభాలను నమోదు చేశాయి. మరోవైపు ఎఫ్ఎంసీజీ ఫ్లాట్‌గా ముగిసింది. ఫార్మా, మీడియా స్వల్పంగా పతనమైంది.

## వరుసగా ఆరోరోజు పెరిగిన బంగారం ధరలు.. సరికొత్త గరిష్ఠానికి చేరిన వెండి..!

న్యూఢిల్లీ,
బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. వరుసగా రోజు ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం రూ.వెయ్యి పెరగడంతో 24 క్యారెట్ల పసిడి ధర తులానికి రూ.1,05,670 చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.800 పెరిగడంతో ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి రూ.1,04,800కి ఎగిసింది. అదే సమయంలో వెండి ధరలు రూ.1,000 పెరిగి కిలోకు రూ.1.26లక్షలకు చేరుకొని సరికొత్త గరిష్ఠాలను తాకింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధరలను ధ్రువీకరించింది. ఈ నెలలో యూఎస్ ఫెడల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించనుందన్న అంచనాలు.. విదేశీ మార్కెట్ల నుంచి బలమైన డిమాండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి. అయితే, వెండి ధరలు పెరగడానికి దేశీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఉందని బ్రోకరేజ్ సంస్థ ట్రేడ్జిని చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ త్రివేశ్ డీ తెలిపారు. దీనికి క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్‌లో పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణంగా పేర్కొన్నారు.యూఎస్ జియోలాజికల్ సర్వే వెండిని ఒక కీలకమైన ఖనిజంగా ప్రతిపాదించడం కూడా కొత్త వేవ్‌ను తీసుకువచ్చిందన్నారు. అంతర్జాతీయంగా రూపాయి విలువ తగ్గడం,



పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా మరింత ఆకర్షణీయంగా మార్చేశాయని త్రివేశ్ డీ పేర్కొన్నారు. ఇక ఎంసీఎక్స్‌లో బంగారం తులానికి రూ.1.05లక్షలు దాటింది. వెండి కిలోకు రూ.1.25లక్షలకు దగ్గరలో ఉన్నది. సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో ఎంసీఎక్స్‌లో అక్టోబర్ కాంట్రాక్టుకు అత్యధికంగా ట్రేడ్ అయిన గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాములకు రూ.2,113 లేదా 2.03 శాతం పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠస్థాయి 1000 వద్ద నిలిచింది. ఆ తర్వాత డిసెంబర్ కాంట్రాక్టుకు సంబంధించిన బంగారం ఫ్యూచర్స్ రూ.1,682 పెరిగి 10 గ్రాములకు రూ.1,06,539 రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. దాంతో పాటు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో డిసెంబర్ కాంట్రాక్టుకు సంబంధించిన సిల్వర్ ఫ్యూచర్స్ సోమవారం రూ.3,117 లేదంటే 2.5 శాతం పెరిగి కిలోకు రూ.1,24,990 రికార్డు స్థాయికి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లో బంగారం మరియు వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో కామెక్స్‌లో డిసెంబర్ కాంట్రాక్టుకు సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు 3,556.87 డాలర్ల రికార్డు స్థాయికి చేరుకున్నాయి. న్యూయార్క్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సుకు 22.51 పెరిగి 3,470.51 డాలర్లకు చేరుకుంది. న్యూయార్క్‌లో కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్ ఔన్సుకు 41 మార్క్‌ను దాటి.. 14 సంవత్సరాల్లో తొలిసారిగా అత్యధిక స్థాయికి చేరింది. స్పాట్ సిల్వర్ ఔన్సుకు 1.96 శాతం పెరిగి 40.47కి చేరుకుంది. రాజకీయ, వాణిజ్య అనిశ్చితి సురక్షితమైన పెట్టుబడికి మద్దతు ఇచ్చిందని.. అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సుంకాలు చట్టవిరుద్ధమని యుఎస్ కోర్టు తీర్పు ఇచ్చిందని.. దాంతో రాజకీయ, వాణిజ్య అనిశ్చితి కొనసాగుతుందని కోటక్ సెక్యూరిటీస్ ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా అన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల పసిడి రూ.1,05,880 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం రూ.97,050 పలుకుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.36లక్షల వద్ద కొనసాగుతున్నది.

## వాహన విక్రయాలు డౌన్

న్యూఢిల్లీ,
వాహన విక్రయా లు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. జీఎస్టీని హేతుబద్దీకరించనుండటంతో ధరలు తగ్గుతాయన్న అంచనాతో కొనుగోలుదారులు వెనుకంజ వేశారు. దీంతో ఆగస్టు నెలలో వాహన విక్రయాలకు బ్రేక్‌పడింది.వాహన దిగ్గజ సంస్థలైన మారుతి సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా, టాటా మోటర్స్ అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. గత నెలలో మారుతి అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 8 శాతం తగ్గగా, హ్యుందాయ్ సేల్స్ 4 శాతం, మహీం ద్రా ఒక్కశాతం తగ్గుముఖం పట్టాయి.




## ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో అశ్విన్.. వేలంలో రికార్డు ధర పలికేనా..?

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ కొత్త జర్నీకి శ్రీకారం చుడుతున్నాడు. విదేశీ లీగ్స్‌లో ఆడేందుకే ఐపీఎల్ నుంచి వైదొలిగిన ఈ స్పిన్ ఆల్‌రౌండర్ వేలానికి సిద్ధమవుతున్నాడు. దుబాయ్ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ టీ20లీగ్ లో అశ్విన్ పేరు రిజిష్టర్ చేసుకున్నాడు. నాలుగో సీజన్ కోసం సెప్టెంబర్ 30న జరుగబోయే వేలం జరుగనుంది. ఈ ఆక్షన్‌లో మ్యాచ్ విన్నర్ అయిన యశ్ కోసం ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరించే అవకాశముంది.ఐపీఎల్‌కు అల్విదా పలికిన అశ్విన్ తన భవిష్యత్ ప్రణాళికలు.. తదుపరి ఆడబోయే లీగ్ గురించి క్రిక్‌బజ్‌తో పలు విషయాలు పంచుకున్నాడు. తాను ఇంటర్నేషనల్ టీ20 వేలంలో పేరు నమోదు చేసుకున్నానని భారత మాజీ స్పిన్నర్ వెల్లడించాడు. 'త్వరలోనే ఐఎల్‌టీ20 నాలుగో సీజన్ వేలం మొదలవ్వనుంది. కాబట్టి నా పేరును రిజిష్టర్ చేసుకున్నా. నన్ను ఎవరో ఒకరు కొంటారనే





నమ్మకంతో ఉన్నాను' అని అశ్విన్ పేర్కొన్నాడు. అదే జరిగితే ఈ లీగ్‌లో ఆడనున్న నాలుగో భారతీయుడిగా అశ్విన్ గుర్తింపు సాధిస్తాడు. అతడికంటే ముందు రాబిన్ ఊతప్ప, యూసుఫ్ పఠాన్, అంబటి రాయుడు ఐఎల్‌టీ20లో తమ సత్తా చాటారు. ఆరంభ సీజన్ నుంచి ఈ మెగా టోర్నీలో ఆరు జట్లు పోటీ పడుతున్నాయి. వీటిలో ఐపీఎల్ సిస్టర్ ఫ్రాంచైజీ టీమ్స్ కూడా ఉన్నాయి. ఆ ఆరు టీమ్‌లు ఇవే.. అబుదాబీ నైట్ రైడర్స్, డెజర్ట్ వైపర్స్, దుబాయ్ క్యాపిటల్స్, గల్ఫ్ జెయింట్స్, ఎంఐ ఎమిరేట్స్, షార్జా వారియర్స్.

**ఏ జట్టు తరఫున ఎన్ని వికెట్లు..**

ఐపీఎల్‌లో విజయవంతమైన బౌలర్ అయిన అశ్విన్ ఐదు ఫ్రాంచైజీల తరఫున ఇరగదీశాడు. ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు(187) తీసిన ఐదో బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడీ స్పిన్ దిగ్గజం. చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీతో ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 97 వికెట్లు తీశాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున 35 వికెట్లు, పంజాబ్ కింగ్స్ బౌలర్‌గా 25 వికెట్లు, ఢిల్లీ క్యాపిటల్స్ అస్త్రంగా 20 వికెట్లు, పుణే రైజింగ్ సూపర్ జెయింట్స్ ప్రధాన స్పిన్నర్‌గా 10 వికెట్లు పడగొట్టాడీ వెటరన్.

## ప్రత్యర్థుల పాలిట సింహస్వప్నం. హ్యాట్రిక్ ట్రోఫీలతో సరికొత్త చరిత్ర..!

పొట్టి క్రికెట్‌లో సంచలన విజయాలు మామూలే. కానీ, ఒకేఒక జట్టు వరుసపెట్టి టైటిళ్లు గెలవడం మాత్రం దాదాపు అసాధ్యమే. అయితే.. ఒక జట్టు మాత్రం నభూతో నభవిష్యత్ అనేలా.. కొన్ని తరాలు నిలిచిపోయే ప్రదర్శనతో ఔరా అనిపించింది. 'ది హండ్రెడ్ లీగ్' లో తమ ఆధిపత్యాన్ని చాటుతూ వరుసగా మూడో ఏడాటి టైటిల్ కొల్లగొట్టింది. ప్రత్యర్థుల పాలిటి సింహస్వప్నంలా నిలుస్తూ హ్యాట్రిక్ ట్రోఫీతో చెక్కుచెదరని రికార్డు నెలకొల్పింది ఓవల్ ఇన్విన్సిబుల్స్ . వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా మాదిరిగా ఈ వంద బంతుల టోర్నీలో అజేయ శక్తిగా ఎదిగిన ఓవల్ జట్టు విజయ ప్రస్థానమిది.ఐపీఎల్ స్ఫూర్తిగా ఇంగ్లండ్ గడ్డపై 'ది హండ్రెడ్ లీగ్' ఏమంట మొదలైందోగానీ.. ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టు టైటిళ్ల వేటతో దడపుట్టిస్తోంది. 2023 ఆరంభ సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచిన ఓవల్.. నిరుడు కూడా



దుమ్మురేపి ట్రోఫీని తన్నుకుపోయింది. ఈ ఏడాది కూడా ఫేవరెట్‌గా బరిలోకి దిగి హ్యాట్రిక్ టైటిల్‌తో నవ చరిత్రకు నాంది పలికింది. ఆదివారం జరిగిన ఫైనల్లో ట్రెంట్ రాకెట్స్ కు సామ్ బిల్లింగ్స్ నేతృత్వంలోని ఓవల్ టీమ్ చెక్ పెట్టింది. దాంతో తొలిసారి విజేతగా నిలవాలనుకున్న రాకెట్ జట్టు కల కలగానే మిగిలిపోయింది. మొదట విల్ జాక్స్(72) విధ్వంసంతో 5 వికెట్ల నష్టానికి 168 రన్స్ చేసింది. దాంతో, రాకెట్స్ బ్యాటర్లు లక్ష్యాన్ని తేలికగా ఛేదిస్తారని.. ఈసారి ఓవల్ ఇన్విసిబుల్స్ రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సిందే అని అనుకున్నారంతా. కానీ బౌలింగ్‌లో నాథన్ సోవ్టర్ (3-250)తో ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. దాంతో, రాకెట్స్ టీమ్‌ను 26 పరుగుల తేడాతో మట్టికరిపించిన ఓవల్ జట్టు ముచ్చటగా మూడోసారి ఛాంపియన్‌గా మురిసిపోయింది.

**రెండో జట్టుగా రికార్డు..**

పొట్టి క్రికెట్‌లో వరుసగా మూడు టైటిళ్లు గెలుపొందిన రెండో జట్టుగా ఓవల్ ఇన్విసిబుల్స్ అవతరించింది. ఈ జట్టు కంటే ముందు కరీబియన్ టీ20 కప్‌లో ట్రినిడాడ్ టొబాగో ఇలానే హ్యాట్రిక్ టైటిళ్లతో రికార్డు నెలకొల్పింది. దినేశ్ రామ్‌దిన్ నేతృత్వంలోని ట్రినిడాడ్ 2011, 2012, 2013లో ఛాంపియన్‌గా నిలిచింది.

# స్పోర్ట్స్

## అమ్మాయిలపై కాసుల వర్షం

**ఐసీసీ వన్డే ప్రపంచకప్‌నకు భారీ ప్రైజ్‌మనీ**

**టోర్నీకి రూ. 122 కోట్లు**

**విజేతకు రూ. 40 కోట్లు**

**గతంతో పోల్చితే నాలుగు రెట్లు అధికం**

మరికొద్దిరోజుల్లో భారత్, శ్రీలంక వేదికలుగా మొదలుకాబోయే మహిళల వన్డే ప్రపంచకప్ ముందు మహిళా క్రికెటర్లకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) శుభవార్త చెప్పింది. వన్డే ప్రపంచకప్ ఈవెంట్‌కు మునుపెన్నడూ లేని





విధంగా, పురుషుల క్రికెట్ కంటే ఎక్కువగా ప్రైజ్‌మనీని పెంచి అమ్మాయిలపై కాసుల వర్షం కురిపించనుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 02 వరకు 8 జట్లు పాల్గొనబోయే వన్డే ప్రపంచకప్ కోసం 13.88 యూఎస్ మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 122.5 కోట్లు) నగదు బహుమతిని ప్రకటించింది.

న్యూజిలాండ్‌లో జరిగిన 2022 ఎడిషన్‌తో (రూ. 31 కోట్లు) పోల్చితే ఇది సుమారు నాలుగింతలు అధికం. ఈ మెగా ఈవెంట్‌లో విజేతగా నిలిచే జట్టుకు రూ. 39.55 కోట్లు (4.48 మిలియన్ యూఎస్ డాలర్లు) అందనుంది. గత ఎడిషన్‌లో టైటిల్ గెలిచిన ఆస్ట్రేలియాకు రూ. 11.65 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. దానితో పోలిస్తే ఇది మూడింతలు ఎక్కువ కావడం విశేషం. 2025 ఎడిషన్‌లో రన్నరప్‌నకు రూ. 19.77 కోట్లు (2022లో రూ. 5.30 కోట్లు) దక్కనుంది.

**అబ్బాయిల కంటే అధికం**

భారత్ వేదికగా 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ప్రైజ్‌మనీ (రూ. 88.26 కోట్లు) కంటే తాజా పెంపు అధికం. అప్పుడు ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా జట్టుకు దక్కిన మొత్తం (రూ. 35 కోట్లు) కంటే ఇప్పుడు మహిళల వరల్డ్ కప్ గెలుచుకున్న జట్టుకు (రూ. 40 కోట్లు) మరో రూ. 5 కోట్లు అదనంగా దక్కనుంది.

ఇక ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌లో సెమీస్ చేరిన జట్లకు రూ. 9.89 కోట్లు (గత ఎడిషన్‌లో రూ. 2.65 కోట్లు) అందజేయనుండగా ఐదు, ఆరు స్థానాల్లో నిలిచే జట్లకు రూ. 4.50 కోట్లు అందనుంది. 7,8 స్థానాల్లో నిలిచే జట్లకు రూ. 2.2 కోట్లు ఇవ్వనుండగా ప్రపంచకప్‌లో పాల్గొన్న ప్రతి జట్టుకూ అదనంగా రూ. 2 కోట్లు దక్కుతాయి. మహిళల క్రికెట్‌కు ప్రోత్సహించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఐసీసీ తెలిపింది.








# ఉస్తాద్ భగత్ సింగ్ ఫుల్ మీల్స్ రెడీ..

## బర్త్ డే సందర్భంగా ప్రత్యేక పోస్టర్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం తన రాజకీయ బాధ్యతలతో పాటు సినిమాలపై కూడా పూర్తి ఫోకస్ పెట్టారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా, తన కమిట్ అయిన సినిమాలకు సమయం కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో చాలా కాలంగా వేచిచూస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ మళ్లీ ప్రారంభమైంది. ఈ సినిమాను హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. 2023లోనే సినిమా ప్రారంభమై, కొన్ని షెడ్యూల్స్ పూర్తయ్యాయి. అయితే ఎన్నికల నేపథ్యంతో చిత్రానికి బ్రేక్ పడింది. ఇటీవల తిరిగి షూటింగ్ ప్రారంభం కాగా, చిత్రీకరణ శరవేగంగా జరుగుతుంది.అయితే ఈ మూవీ కథను రాజకీయ నేపథ్యంతో సిద్ధం చేసి, అప్పటి ఎన్నికల వాతావరణానికి అనుగుణంగా రూపొందించారు. పవన్ కళ్యాణ్ రాజకీయ సందేశాలను, ప్రజలలో ఆవశ్యకంగా పంచాలనుకున్న విషయాలను ఈ చిత్రంలో ప్రస్తావించేందుకు దర్శకుడు ప్రణాళిక వేసినట్లు సమాచారం. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రభుత్వంలో ఉన్నందున, అతడి బాధ్యతలతో సమన్వయం కోసం, కథను పూర్తిగా మళ్లీ డిజైన్ చేశారని సమాచారం. రాజకీయ డైలాగులు, ఎన్నికల నేపథ్యంలో ఉన్న సీన్లను తొలగించి, ప్రేక్షకులను ఆకట్టుకునే ఇంట్రెస్టింగ్ సీన్లను చేర్చినట్టు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ తమ్ముడు, ఖుషి రోజులను గుర్తు చేసే విధంగా యంగ్ లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని స్టిల్స్, లుక్స్ చూసిన అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. తాజాగా పవన్ కళ్యాణ్ బర్త్ డే సందర్భంగా పోస్టర్ విడుదల చేశారు. ఇందులో పవన్ కళ్యాణ్ లుక్ అభిమానులని ఆకట్టుకుంటుంది. ఏదో పాటలోని స్టిల్ ఇది కాగా, ఇది ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది. ఈ పోస్టర్‌ని తెగ వైరల్ చేస్తున్నారు. ఇక పవన్ నటించిన "ఓజీ" సెప్టెంబర్ 25, 2025న విడుదలవుతుండగా, "ఉస్తాద్ భగత్ సింగ్" సినిమాను 2026 సమ్మర్ కి విడుదల చేయాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# అనుష్క సరోజ 2 చేయాలని చెప్పిందట..

## ఇంతకీ క్రిష్ ప్లాన్ ఏంటో మరి..?

స్టార్ హీరోయిన్ అనుష్కా శెట్టి నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో తెలిసిందే. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సూపర్ పాపులారిటీ సంపాదించుకుంది స్వీటీ. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసే ఈ బెంగళూరు సుందరి తాజాగా ఘాటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నవిషయం తెలిసిందే.క్రిష్ దర్శకత్వం వహించిన ఈ మూవీ సెప్టెంబర్ 5న తెలుగు, తమిళంతోపాటు పలు భాషల్లో విడుదల కానుంది. కాగా వేదం సినిమా తర్వాత క్రిష్, అనుష్క కాంబోలో వస్తున్న రెండో సినిమా కావడంతో ఘాటిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. అయితే వేదం సినిమాలో అనుష్కా శెట్టి పోషించిన సరోజ పాత్రకు ఏ స్థాయిలో గుర్తింపు వచ్చిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా కాలంగా అనుష్క, తాను ఓ ఎక్జయిటింగ్ ప్రాజెక్టుపై పనిచేయాలనుకుంటున్నామని చెప్పాడు క్రిష్. అంతేకాదు అనుష్క తనకు సరోజ 2 సినిమా చేయాలని కూడా సూచించిందని చెప్పాడు క్రిష్.నిజంగా ఈ ఐకానిక్ రోల్‌ను సిల్వర్ స్క్రీన్‌పై ప్రజెంట్ చేస్తే ప్రేక్షకులకు థ్రిల్ అందించడం పక్కా అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి రాబోయే రోజుల్లో అనుష్క సలహాను క్రిష్ సీరియస్‌గా తీసుకుని సరోజ 2ను సెట్స్‌పైకి తీసుకెళ్తాడా..? లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఈ క్రేజీ కాంబో రిపీట్ అయితే మాత్రం బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కావడం గ్యారంటీ అని అప్పుడు చర్చించుకుంటున్నారు సినీ జనాలు .యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఘాటి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో విక్రం ప్రభు, చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ఎన్టీఆర్ డ్రాగన్‌లో రుక్మిణీ..

## అఫీషియల్‌గా ప్రకటించిన మేకర్స్

ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కన్నడ భామల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రష్మిక మందానా బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతుంటే, నభా నటేష్, శ్రద్ధా శ్రీనాథ్ లాంటి యాక్ట్రెస్‌లు కాస్త వెనకబడ్డారు. ఇక ఆషిక రంగనాథ్‌కు తెలుగులో అవకాశాలు వచ్చిన హిట్ దక్కించుకోలేకపోయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ 'విశ్వంభర' మీదే ఉన్నాయి. ఇక ఈ పోటీలో మరో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ చేరింది. 2019లో 'బీర్బల్' సినిమాతో కన్నడలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీకి నిజమైన గుర్తింపు మాత్రం 2023లో వచ్చిన క్లాసిక్ లవ్‌స్టోరి 'సప్త సాగరాలు దాటి' తో వచ్చింది. ఇందులో ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్, క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్‌ను పూర్తిగా మలిచేసింది.ఈ సినిమా నాకు రెండో జీవితాన్ని ఇచ్చింది. ఒక దశలో నటిగా నేను సెట్ అవుతానా లేదా అనే డైలమాలో ఉన్నాను. కానీ 'సప్త సాగరాలు దాటి' వల్ల నా జీవితం మారిపోయింది," అని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పింది.రుక్మిణీ వసంత్ తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయినప్పటికీ, రుక్మిణీకి అవకాశాలు మాత్రం తగ్గలేదు.ఈ బ్యూటీ ఇప్పుడు ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీ 'డ్రాగన్' లో హీరోయిన్‌గా నటిస్తోంది. కొద్ది రోజులుగా ఈ విషయంకి సంబంధించి ప్రచారాలు జరుగుతుండగా, తాజాగా ఈ విషయాన్ని మదరాసి చిత్ర నిర్మాత ఎన్వీ ప్రసాద్ కన్‌ఫాం చేశారు.సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఎన్వీ ప్రసాద్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ చిత్రానికి ఆమె రూ. 1.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటోందన్న టాక్ ఫిలింనగర్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉండడం, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడంతో, ఆమె అడిగినంత రెమ్యునరేషన్‌కు మేకర్స్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాగా, తమిళ స్టార్ శివకార్తికేయన్ సరసన 'మదరాసి' అనే చిత్రంలో నటించిన రుక్మిణీ, కాంతార 2 చిత్రంలో కూడా నటిస్తుంది. అలానే టాక్సిక్‌లోను ఈ ముద్దుగుమ్మ కథానాయికగా నటిస్తుంది. చూస్తుంటే రానున్న రోజులలో ఈ ముద్దుగుమ్మ హవా ఓ రేంజ్‌లో ఉండనుందని అర్థమవుతుంది.



# అదిరేటి డ్రెస్‌లో అదిరిపోయిన రాములమ్మ..

## చూపు తిప్పుకోవడం కష్టమే!

అందాల ముద్దుగుమ్మ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. యాంకర్‌గా రాణివ్వడమే కాకుండా, పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది.పటాస్ కామెడీ షోతో తెలుగు అభిమానులకు పరిచయమైన ఈ చిన్నది, తన కామెడీ, పంచ్ డైలాగ్స్, అల్లరితో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా ఏ షోలనైనా సరే ఈ చిన్నది చేసే సందడి మాములుగా ఉండదు. లేదు. తన దైన తీరులో కామెడీ పండిస్తూ అందరినీ ఆకట్టుకుంటుంది.పటాస్‌తో ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తెలుగు బిగ్గెస్ట్ రియాల్టీ షో బిగ్ బాస్‌కు వెళ్లి తన కంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తన ఆటతీరు, మాటతీరుతో ఎంతో మంది అభిమానులను కూడగట్టుకుంది. అంతే కాకుండా ఈ బ్యూటీ రన్నర్‌గా నిలిచిన విషయం తెలిసిందే.ఇక టాలీవుడ్ టాప్ మోస్ట్ యాంకర్లలో ఈ బ్యూటీ ఒకరు. ప్రస్తుతం వరసగా షోలు చేస్తూ బిజీ బిజీగా గడిపేస్తుంది. స్టార్ మా వరస షోలకు యాంకర్‌గా చేస్తూ తన సత్తా చాటుతుంది. అంతే కాకుండా, బిగ్ బాస్ అగ్నీ పరీక్ష కార్యక్రమానికి హోస్ట్ గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, స్టైలిష్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492